## క్లుప్తంగా

### సిరులతల్లికి పంచామృతాభిషేకం



ప్రత్యేక అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో గురువారం ఘనంగా త్రికాల పంచామృతాభిషేకం జరిపారు. ఈ సేవలో 36 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### టూల్స్ ఫర్ ఫ్యూచర్‌పై సదస్సు



మాట్లాడుతున్న కుమార్‌రాజా

మహారాణిపేట : ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె.కుమార్‌రాజా ఆధ్వర్యంలో టూల్స్ ఫర్ ఫ్యూచర్ కార్యక్రమం హోటల్ బెస్ట్ వెస్టన్‌లో గురువారం జరిగింది. మాజీ జాతీయ అధ్యక్షుడు కె.వి.రత్నం ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ చాట్ జీపీటీ అప్లికేషన్లపై ప్రదర్శన నిర్వహించారు. చాట్ జీపీటీని ఉపయోగించడం ద్వారా వ్యాపార లావాదేవీల్లో పని భారం తగ్గించుకోవచ్చని అన్నారు. ఈసీ సభ్యుడు డాక్టర్ కె.కె.రాజా, విశాఖ మండల చైరపర్సన్ చిట్టూరి శ్రీనాథ్, వైస్ చైర్‌పర్సన్ ఎ.లీలారాణి, మహిళా విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ గీతా శ్రీకాంత్, జేసీఐ ఫాస్ట్ ప్రెసిడెంట్ కె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### హిజ్రా ఎల్లాజీ ప్రచారం



ప్రచారం చేస్తున్న సూరాడ ఎల్లాజీ

దాబాగార్డెన్స్ : సమాజ్‌వాదీ పార్టీ దక్షిణ ఎమ్మెల్యేగా బరిలో దిగిన సూరాడ ఎల్లాజీ ప్రచారం ముమ్మరం చేశారు. నియోజకవర్గ పరిధి పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తూ ఓటు అభ్యర్థించారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలను కలిసి ఓటు అభ్యర్థించినట్లు చెప్పారు.

### మోదీ అధికారంలోకి వస్తే ప్రాంతీయ పార్టీలు కనుమరుగు



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అల్లిపురం : మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రాంతీయ పార్టీలు దుకాణాలు బంద్ చేసుకోవాల్సిందే అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీలకు సీట్లు, ఓట్లు రాకపోయినా ప్రజల తరఫున పోరాడతామని స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాజ్యాంగం ఉండదన్నారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, సీపీఐ అభ్యర్థి అత్తిలి విమల, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, రాష్ట్ర నాయకుడు చలసాని రాఘవేంద్రరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎస్‌జే అచ్యుతరావు పాల్గొన్నారు.



వాసుపల్లికి హారతులు పడుతున్న మహిళలు



33వ వార్డులో ప్రచారం చేస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

# టీడీపీ, జనసేన పతనం మొదలైంది

- 33వ వార్డు ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్
- హారతులు పట్టి ఆదరించిన మహిళలు

"దక్షిణలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రచారం మొదలు పెట్టిన నాటి నుంచి ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ.. తమ కష్టాలకు బాసటగా నిలిచిన ఆయనకు స్థానికులు అండగా నిలుస్తున్నారు. హారతులు పట్టి, విజయ తిలకం దిద్దుతున్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం మళ్లీ జగనన్నను సీఎంగా, వాసుపల్లిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని మద్దతు ప్రకటిస్తున్నారు."



32వ వార్డులో ప్రచారం చేస్తున్న బోణి దేవ తదితరులు

అల్లిపురం : తెలుగువారి ఆత్మగౌరవాన్ని బీజేపీకి తాకట్టుపెట్టి జతకట్టిన రోజే టీడీపీ, జనసేన పార్టీల పతనం మొదలైందని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 33వ వార్డు అల్లిపురంలో గురువారం ఆయన వెంకటేశ్వరమెట్ట, ఎరుకలవీధి, గోవింద్‌రోడ్డు, బంగారమ్మమెట్ట, కంఠంవారివీధి, అస్సాంగార్డెన్స్, కుమ్మరవీధి, తెలుగువీధి, అల్లిపురం మెయిన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సెంట్రల్ ఇంటెలిజెన్స్ సర్వే ప్రకారం 128 సీట్లు వైఎస్సార్‌సీపీకి వస్తాయన్నారు. అన్ని కులాలు నేడు జగన్ వెంట ఉన్నాయన్నారు. ప్రజల గుండెల్లో ఉండే నేతగా ప్రజల ఆశలు తీరుస్తున్న ఒకే ఒక్క సీఎం జగనన్న అన్నారు. నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏడు సీట్లు కైవసం చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పచ్చిరిపల్లి రాము, రమేష్, మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్, పాల శ్రీహరిరెడ్డి, బోర శ్రీనివాసరెడ్డి, కొడమంచిలి శ్రీను, కణితి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



చంటి పాపను ఎత్తుకుని ప్రచారంలో పాల్గొన్న వాసుపల్లి

**32వ వార్డులో..**

వార్డు నాయకుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బోణి దేవ ఆధ్వర్యంలో 32వ వార్డు చలువతోట, యల్లపువారివీధి, చెరువుగట్టు ప్రాంతాల్లో చురుగ్గా ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించి, మళ్లీ జగన్‌ని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు.

### చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న వాసుపల్లి

దాబాగార్డెన్స్: జీవీఎంసీ 29వ వార్డు రామజోగిపేట వద్ద శ్రీవేంకటేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైఎస్సార్‌సీపీ దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ గురువారం ప్రారంభించారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు. ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాధ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగానే వేసవిలో బాటసారులకు చలివేంద్రం ప్రారంభించినట్టు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ వీవీ రావు, కోన ప్రకాష్, పీతల వాసు, కోన శంకర్, ఆరుగుల రాజ్‌కుమార్, కనకల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నమాచార్య సంకీర్తన పోటీలకు ఆహ్వానం

దాబాగార్డెన్స్ : **పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయ**ంతిని పురస్కరించుకుని శ్రుతిలయ సాంస్కృతిక భక్తి సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో మే 19న పోటీలు నిర్వహించనున్నట్టు సంస్థ అధ్యక్షుడు శృతిలయ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30 గంటల నుంచి ద్వారకానగర్ పౌరగ్రంథాలయం వేదికగా నాలుగు విభాగాల్లో నిర్వహించనున్న అన్నమాచార్య సంకీర్తన పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. పోటీలో పాల్గొనదలిచే భక్తులు పేరు, వయసు, స్కూల్ పేరు, ఆధార్ నంబరు, సెల్ నంబరు తెలియజేయాలని, దరఖాస్తులు మే 8వ తేదీ లోగా అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9849829297 నంబరులో సంప్రదించాలన్నారు.

## పూలేకు ఘన నివాళులు



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కమిషనర్ విశ్వనాథన్ తదితరులు



జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మహారాణిపేట : మహాత్మ జ్యోతిరావు పూలే కుల వివక్ష నిర్మూలనకు కృషి చేశారని బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ అన్నారు. గురువారం జిల్లా కోర్టు దగ్గర గల పూలే విగ్రహం వద్ద బీజేపీ దక్షిణ నియోజకవర్గం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్ ముందుగా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వితంతువుల కోసం వసతి గృహం స్థాపించి సేవలందించిన వ్యక్తి పూలే అన్నారు. బీజేపీ నేతలు దేవర చంద్రశేఖర్, ఆల్బర్ట్, రాజబాబు, బొక్కాకుల రాంబాబు, కొప్పల రామ్‌కుమార్, గేదెల శ్రీహరి, జగదీష్, పావని, సుశీల, భారతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో..**

దాబాగార్డెన్స్ : ఈ దేశానికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఆదర్శప్రాయమని జీవీఎంసీ అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ అన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గురువారం పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పలువురు అధికారులతో కలిసి విశ్వనాథన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సంఘ సంస్కర్త, రచయిత అని, మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకు విద్యనందించడంలో ఆయన చేసిన కృషి అనేక రంగాలకు విస్తరించిందన్నారు. అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఎస్ఎస్ వర్మ, ప్రధాన ఇంజినీరు పి. రవికృష్ణరాజు, కార్యదర్శి నల్లనయ్య, యూసీడీ ప్రాజెక్టు అధికారులు లక్ష్మి, రమణమ్మ, డీపీవో ఎంవీడీ ఫణిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన వెలంపేట స్థానికులు



కల్లుపాకలు ప్రాంతంలో స్థానికులతో వాసుపల్లి, శ్రీవత్సవ్ తదితరులు



పార్టీలో చేరిన జనసేన, టీడీపీ కార్యకర్తలు

దాబాగార్డెన్స్ : మీకు వచ్చే సమస్య పరిష్కరించడానికి ఒక్క ఫోన్ కాల్ మాత్రమే దూరమని వైఎస్సార్‌సీపీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 35వ వార్డు కల్లుపాకలు ప్రాంతంలో నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, వార్డు నాయకుడు అలపున కనకరెడ్డితో కలిసి నిర్వహించిన సమావేశంలో యాత సేవా సంఘం, ఫౌండేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కిక్ బాక్సింగ్ లీగ్ చైర్మన్ టెంకి దుర్గా, గండిబోయిన చిన్నా, చెల్లా సంయుక్త ఆధ్వర్యంలో 300 మంది స్థానికులు, యువకులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిలో గండిబోయిన శ్రీనివాస్, నాగు, నూకరత్నం, బొండల అప్పలరాజు, కాండ్రేగుల రూప పాల్గొన్నారు.

**పార్టీలో చేరిన వెలంపేట స్థానికులు..**

వెలంపేటకు చెందిన 50 మంది స్థానికులు వార్డు నాయకుడు అలపన కనకరెడ్డి అధ్యక్షతన జీరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో చేరారు. గంగాధర్, లోకేష్, రమణ, నాయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

**41వ వార్డు జనసేన, టీడీపీ నుంచి చేరికలు..**

జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం నుంచి జనసేన, టీడీపీ కార్యకర్తలు జేసీఎస్ మండల అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. 41వ వార్డు నాయకుడు వేలంగిణిరావు తదితరులు పాల్గొన్నారు.

**27వ వార్డు నుంచి..**


జీవీఎంసీ 27వ వార్డు దొండపర్తికి చెందిన 50 మంది యువకులు వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వాసుపల్లి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. సంతోష్, హేమంత్, మహేష్, చున్నూ, రమణ, టి. సాయి, ఎం. శ్రీనివాసరెడ్డి, అనిల్, మనోజ్ ఉన్నారు.

**చిలకపేట నుంచి..**

జీవీఎంసీ 39వ వార్డు చిలకపేట నుంచి మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం నేతృత్వంలో 50 మంది యువకులు పార్టీలో చేరారు. పి. మంగమ్మ, వెంకట నరసింహమూర్తి, రాములమ్మ, గంగమ్మ, ఎల్లాజీ, శివ, కల్యాణ్, బాలు, రాజేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



39వ వార్డు చిలకపేట నుంచి చేరిన యువకులు



27వ వార్డు నుంచి చేరిన యువకులు

## భక్తిశ్రద్ధలతో రంజాన్



కోటవీధిలో ముస్లింలతో వాసుపల్లి గణేష్‌కుమార్



నమాజ్‌లో పాల్గొన్న వాసుపల్లి



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న వాసుపల్లి, డాక్టర్ జహీర్ అహ్మద్

దాబాగార్డెన్స్ : నియోజకవర్గంలోని చెంగల్రావుపేటలో గల అతి పురాతన జామియా మసీదు, కోటవీధి దర్గా, అంబుసరంగు వీధిలో గల మసీదు, భూపేష్‌నగర్‌లో గల కేరళ మసీదు, జెండాచెట్టు మసీదు, జగదాంబ జంక్షన్‌లో గల మక్కా మసీదులో రంజాన్ వేడుకలు జరిగాయి. ముస్లిం చిన్నారులు రకరకాల దుస్తులతో ప్రత్యేకంగా కనిపించి అలరించారు. పాతనగరంలోని పలువురు ముస్లింలకు వైఎస్సార్‌సీపీ నాయకులు ఈద్ ముబారక్ తెలిపారు. బుధవారం రాత్రి నెలవంక దర్శనంతో ఉపవాసాలు విరమించారు. మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలందరూ సంతోషంగా ఒక చోటుకు వచ్చి ఈద్–ఉల్–ఫితర్ జరుపుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. జగదాంబ జంక్షన్ సమీపాన గల మక్కా మసీదులో ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు ఖురాన్ చదివి వినిపించారు. రంజాన్ పవిత్ర మాసంలో పొందే ప్రతిఫలాలు తెలియజేశారు. నమాజ్‌కు ముందు పేదలు అనాథలకు ఫిత్రా, జకాత్ దానాలు చేశారు.

**అంబుసరంగ్‌వీధిలో..**

పాతనగరంలో గల అంబుసరంగ్ ఈద్గా మైదానంలో రంజాన్ పండగను పురస్కరించుకుని ముస్లింలు పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్, కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. వాసుపల్లి ముస్లింలతో కాసేపు ముచ్చటించారు. నమాజ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొన్నారు.

**ప్రత్యేక ప్రార్థనలు..**

అల్లిపురం : నియోజకవర్గంలో రిజర్వ్‌లైన్ మసీదు, అల్లిపురం యాతపేట వద్ద గల మస్జీద్ ఈ ఫిర్దోస్, కోటవీధి మసీదులతో పాటు ఏవీఎన్ కాలేజీ దరి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు కొత్తబట్టలు ధరించి ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలు పెద్దల నుంచి ఈద్ (బహుమతులు) అందుకున్నారు. వారి కుటుంబాలు, స్నేహితులతో కలిసి పండగను ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రార్థనల అనంతరం ప్రతి ఒక్కరు తమకు తోచిన ద్రవ్యాలను దానం చేశారు. ప్రత్యేకంగా వెర్మిసెల్లి (సేమ్యా), రోజ్ వాటర్, డ్రైఫ్రూట్స్, కుంకుమపువ్వు, యాలకులతో షీర్ ఖుర్మాను తయారు చేసుకుని ఈద్ ప్రార్థనలు ముగిసిన తర్వాత సేవించి పండగ ఆనందం పొందారు.



ఈద్ ముబారక్ తెలియజేసుకుంటున్న చిన్నారులు

**వాసుపల్లికి శుభాకాంక్షలు..**

దాబాగార్డెన్స్ : రంజాన్ పండగను పురస్కరించుకుని రాష్ట్ర బీసీ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షబీరా బేగం వాసుపల్లి గణేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అవైజ్ కర్నీ, ఐఎఫ్ఎండీ ఇజాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఆలింగనం చేసుకుంటున్న వాసుపల్లి, వంశీకృష్ణ శ్రీనివాస్



అల్లిపురం మసీదులో ఈద్ ప్రార్థనలలో పాల్గొన్న ముస్లింలు



వాసుపల్లికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న షబీరాబేగం

## ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ నేతలు



మంథా వారి వీధిలో ప్రచారం చేస్తున్న మేరీజోన్స్



29వ వార్డులో ప్రచారం చేస్తున్న పీతల వాసు



రావులపల్లి వీధిలో ప్రచారం చేస్తున్న కోడిగుడ్ల శ్రీధర్, మహిళలు



జీవీఎంసీ 29వ వార్డులో ప్రచారం చేస్తున్న నీలాపు లక్ష్మి

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించాలంటూ జీవీఎంసీ 36వ వార్డులో కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ గురువారం రంగిరీజువీధి, మంథా వారి వీధి తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వార్డు నాయకుడు మాసిపోగు రాజు, స్థానికులు పాల్గొన్నారు.

**29వ వార్డులో..**

జీవీఎంసీ 29వ వార్డులోని కృష్ణానగర్, శ్రీరంగపురంలో మండల అధ్యక్షుడు పీతల వాసు ముమ్మరంగా ప్రచారం చేశారు. కనకల ఈశ్వర్, కోరాడ సురేష్, బెవర మహేష్, బుల్లెట్ రవి, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, గుమ్మడి చంద్రమౌళి, రమణ, ఉరికిటి శివ, కనకల రాజు, డొప్ప సూరి, శ్రీను, తుపాకుల రమేష్, తాతారావు, వడ్డాది శివ, కోరాడ సంతోష్, చిన్నారావు, సాయిబాబా, నందకిషోర్ పాల్గొన్నారు.

**నీలాపు లక్ష్మి ఆధ్వర్యంలో..**

జీవీఎంసీ 29వ వార్డులో మహిళా నాయకురాలు నీలాపు లక్ష్మి ఉండమ్మ బొట్టు పెడతా.. అంటూ గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. జయంతి, మహేశ్వరి, సూర్యకళ, భారతి, కమల, అన్నపూర్ణ, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

**39వ వార్డులో..**

జీవీఎంసీ 39వ వార్డులో 36, 38, 39 వార్డుల మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం చిలకపేట, వాడవీధి, థామ్సన్ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**41వ వార్డులో..**

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నేతృత్వంలో గురువారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, జేసీఎస్ క్లస్టర్ ఇంచార్జి కోడిగుడ్ల శ్రీధర్ వడిచెర్ల, రావులపల్లి, బాబుకాలనీ, సెబాస్టియన్ కాలనీ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వేళంగిణిరావు, కుమార్, మధు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, అన్నపూర్ణ, దేవి, జ్యోతి, కుమార్, శ్రావణి, రమేష్‌బాబు పాల్గొన్నారు.



39వ వార్డులో ప్రచారం చేస్తున్న కొల్లి సింహాచలం

### కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి

సీతమ్మధార : కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన గ్యారెంటీలతో తమ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆ పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి పి.సత్యారెడ్డి తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గొంప గోవిందరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అభ్యర్థులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కొయ్య ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డెబ్బై ఐదేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించారన్నారు. సీబీఐ, ఈడీలను పక్కన పెట్టుకుని బీజేపీ సాగిస్తున్న అరాచక పాలన అంతమొందించడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, అభ్యర్థులు పాల్గొన్నారు.